ప్రమాదంలో ప్రజాస్వామ్యం, ఫెడరలిజం

- వాటి రక్షణ బాధ్యత జర్నలిస్టులు, దేశభక్తులపైనే : బివి రాఘవులు
- జన ప్రియం కోసం... జన ప్రయోజనం కోసం పత్రికలు పనిచేయాలి : తమ్మినేని
- పీడితుల పక్షాన మీడియా నిలబడాలి : జాన్‌వెస్లీ

ప్రజాశక్తి - హైదరాబాద్ బ్యూరో

దేశంలో ప్రజాస్వామ్యం, లౌకికవాదం, ఫెడరలిజం ప్రమాదంలో పడ్డాయని, వాటిని రక్షించాల్సిన బాధ్యత మీడియాపైనా, జర్నలిస్టులపైనా, దేశభక్తులపైనా ఉందని సిపిఎం పొలిట్‌బ్యూరో సభ్యులు బివి రాఘవులు నొక్కి చెప్పారు. పత్రికలెప్పుడూ కనపడని.. వినపడని విషయాల్ని విప్పిచెప్పాలని, కప్పిపెట్టకూడదని సూచించారు. నూటికి 80 శాతం ప్రజల పక్షాన నవతెలంగాణ దినపత్రిక పనిచేస్తోందని సగర్వంగా చెప్పారు. నవతెలంగాణ 10వ వార్షికోత్సవం సందర్భంగా శుక్రవారం హైదరాబాద్ బాగ్‌లింగంపల్లిలోని సుందరయ్య విజ్ఞాన కేంద్రంలో నిర్వహించిన సమావేశంలో ఆయన మాట్లాడారు. దేశప్రయోజనాలను మాని పెట్టుబడిదారుల పక్షాన పత్రికలు నిలబడుతున్న పరిస్థితులుండడం పట్ల ఆందోళన వ్యక్తం చేశారు. నిజాయితీగా, నిక్కచ్చిగా వార్తలు రాసే జర్నలిస్టులపై దేశద్రోహులనే ముద్రవేసి అరెస్టు చేయడాన్ని తప్పుబట్టారు. రైతాంగాన్ని ఉద్యమాన్ని ప్రజలకు విడమర్చి చెప్పిన న్యూస్‌క్లిక్ ఎడిటర్ ప్రబీర్ పురకాయస్తను అరెస్టు చేయడం దారుణమన్నారు. దేశప్రయోజనాల కోసం ఏర్పడిన కెటిపిఎస్, వైటిపిఎస్ వంటి సంస్థల డిజైన్లలో కీలక పాత్ర పోషించిన వ్యక్తి దేశద్రోహి ఎలా అవుతారని నిలదీశారు. ట్రంప్ ఆర్థిక ఆంక్షలు మొదలైతే తెలంగాణకే ఎక్కువ నష్టమని, రాష్ట్రంలోని పాడి, వ్యవసాయం, ఫార్మా, ఆటోమొబైల్, ఐటి రంగాలపై తీవ్ర ప్రభావం పడుతుందని హెచ్చరించారు. ఇక్కడ బాగా పండే సోయా, మొక్కజొన్న పంటల వంగడాలను, పాల ఉత్పత్తులను అమెరికా నుంచి దిగుమతి చేసుకోవడమేంటని ప్రశ్నించారు. మోడీ, ట్రంప్ ఇద్దరు దోస్తులని గొప్ప ప్రచారం చేసుకుంటున్నవారు ట్రంప్ వ్యాఖ్యలపై ఎందుకు సమాధానం చెప్పడం లేదని నిలదీశారు. ప్రతిపక్ష పార్టీలు అధికారంలో ఉన్న రాష్ట్రాల ఆర్థిక వనరులపై కేంద్రంలోని బిజెపి సర్కారు దాడి చేస్తున్నదని, 70 శాతం నిధులు కేంద్రం చేతుల్లో ఉన్నాయని తెలిపారు. రాష్ట్రాలకిచ్చే జిఎస్‌టి ఆదాయం తగ్గుతోందని, సెస్సుల భారం పెరుగుతున్నదని చెప్పారు. మోడీ బొమ్మ పెడితేనే నిధులిస్తామని బెదిరించడం, అప్పుల కోసం ఆంక్షలు విధించడం దారుణమన్నారు. ఫెడరలిజం దెబ్బతింటే దేశం సమైక్యంగా ఉండటం కష్టమని హెచ్చరించారు. ఇలాంటి తరుణంలో స్వాతంత్ర్య ఉద్యమ స్ఫూర్తితో ప్రజలే దేశాన్ని కాపాడుకోవాలని పిలుపునిచ్చారు. సర్ పేరిట బీహార్‌లో బిజెపి కూటమి ప్రభుత్వం ప్రతిపక్ష పార్టీల వాళ్ల ఓట్లు తీసేయించి గెలిచే కుట్రకు తెరలేపిందని విమర్శించారు. 11 రకాల ధ్రువీకరణ పత్రాలు చూపాలనటం దారుణమన్నారు. ఆధార్‌కార్డులు నకిలీవని చెబుతున్నవాళ్లు మహారాష్ట్రంలో 42 వేల మంది తప్పుడు జనన ధ్రువీకరణ పత్రాలు ఉద్యోగాలు పొందారని తేలిందనీ, బీహార్‌లో ఓట్ల ధ్రువీకరణలో జనన ధ్రువీకరణపత్రాలన్నీ కరెక్టేనని ఎలా చెబుతారని ప్రశ్నించారు. మోడీ సర్కారును ప్రశ్నించేవారిపై అర్బన్ నక్సలైట్లు అని ముద్ర వేయడం దారుణమని విమర్శించారు. ఇండియా బ్లాక్‌ను ఏర్పాటు చేసి దేశాన్ని రక్షించే ప్రయత్నం చేస్తున్నామన్నారు. ప్రజాస్వామ్యం ఉంటే ప్రజలకు రక్ష అనీ, సెక్యూలరిజం ఉంటే సోషలిజం సాధ్యమని నొక్కి చెప్పారు. ఇలాంటి తరుణంలో ప్రజల కోసం మరింత ధృడసంకల్పంతో పనిచేసే పత్రికగా నవతెలంగాణ ముందుకు సాగాలని ఆకాంక్షించారు.

సిపిఎం కేంద్ర కమిటీ సభ్యులు తమ్మినేని వీరభద్రం మాట్లాడుతూ ప్రతి రోజూ జనం గొంతుక వినిపించాలనే లక్ష్యంతో నవతెలంగాణ దినపత్రిక పనిచేస్తోందని చెప్పారు. అయితే, జనప్రియం కోసం, జనప్రయోజనం కోసం రాసే వార్తలు వేరని స్పష్టం చేశారు. రేటింగ్‌ల కోసం సినిమా, పాట, సంతోషం...ఇవన్నీ జనప్రియం అన్నారు. ఇష్టమైనది రాస్తే సర్క్యూలేషన్ పెరుగుతుందని, అలాంటి పత్రికలది జనాన్ని సంతోషపెట్టడమేనని చెప్పారు. అలాంటి పత్రికలకు ఆదాయం పెరుగుతుందని, ప్రభుత్వాలు కూడా వాటికే ఎక్కువ ప్రకటనలు, ఆదాయం సమకూర్చిపెడతాయని అన్నారు. కానీ, జనానికి ఏది ప్రయోజనం అనేది చెప్పడం లేదన్నారు. ఇండియా, పాకిస్తాన్ మధ్య జరిగిన యుద్ధ వివరాలను ప్రతిపక్షాలు అడిగాయి...పహల్గాం ఘటన గురించి ప్రశ్నించాయి...ఇంటిలిజెన్స్ వ్యవస్థ లోపాన్ని ఎత్తిచూపాయి... పాకిస్తాన్ పని ఖతం అయిపోయిందన్న ప్రచారం ఊగిపోతున్న సమయంలో సడన్‌గా యుద్ధాన్ని ఎందుకు ఆపారని నిలదీశాయి...కాల్పుల విరమణ మతలబు ఏంటి? ఆ వార్త పాకిస్తాన్‌వాళ్లో, మనదేశంవాళ్లో చెప్పకుండా ట్రంప్ చెప్పడం వెనుక కుట్రేంటని అడిగాయి... వీటిలో ఏ ఒక్క ప్రశ్నకూ సమాధానం రాలేదన్నారు. సమాధానం చెప్పని ప్రభుత్వాన్ని దోషిగా నిలబెట్టాల్సిన నాలుగోస్తంభం మీడియా ఎందుకు సైలెంట్‌గా ఉందని ప్రశ్నించారు. అది పత్రికల బాధ్యత కాదా? అని నిలదీశారు. కొంతసేపు యుద్ధం జరిగితే ఇంగ్లీష్, హిందీ, తెలుగు ఛానళ్లు ఒకటే చర్చ చేశాయనీ, వందమంది ఉగ్రవాదులు చనిపోయారని ఊదరగొట్టాయిగానీ నిజాలను మాత్రం బయటకు వెలికి తీయలేదని విమర్శించారు. విమానాలు ఎన్ని కూలిపోయాయి? యుద్ధమంటే నష్టాలుండవా అని త్రివిధదళాల చీఫ్ అన్నారు..అది ఏంటనేది ఎందుకు చెప్పలేదు? రాఫెల్ విమానాలు కూలిపోయాయని ఎందుకు చెప్పట్లేదు.. ఇప్పుడు ట్రంపే ఐదు రాఫెల్ యుద్ధవిమానాలు కూలాయని చెబుతున్నారన్నారు. శాంతి ఒప్పందం కుదిర్చింది తానేనని గొప్పలు చెప్పుకుంటున్నారు. అది కాదు అని అనే ధైరాన్ని మోడీ ఎందుకు సైలెంట్‌గా ఉన్నారని నిలదీశారు. ట్రంప్ అబద్ధాలు చెప్పాడని స్పష్టం చేయండి అని అడిగితే నోరు తెరవని దద్దమ్మ ప్రధాని మోడీ ఉన్నారని, ఎందుకు దీన్ని ఎక్స్‌పోజ్ చేసే ధైర్యం మీడియా ఎందుకు చేయడంలేదన్నారు. తప్పుడు వార్తలను, కప్పిపుచ్చే వార్తలను ఎందుకు ప్రమోట్ చేస్తున్నాయని నిలదీశారు. తప్పుడు వార్తలకు సింహస్వప్నంగా నిలబడుతున్న పత్రికలు ప్రజాశక్తి, నవతెలంగాణ అని చెప్పారు. ప్రజల నాడిని గమనించి ప్రభుత్వం సక్రమంగా నడిచేలా సూచనలు చేయడంలో పత్రికలది కీలకపాత్ర అని చెప్పారు. ఎన్ని సంక్షోభాలు, ఆటంకాలు వచ్చినా ప్రజాశక్తి, నవతెలంగాణ పత్రికలు విప్లవ వారసత్వంతో ముందుకు సాగుతాయనీ, ప్రభుత్వం కూడా ఆర్థిక సహకారం అందించాలని కోరారు.

సిపిఎం రాష్ట్ర కార్యదర్శి జాన్‌వెస్లీ మాట్లాడుతూ పరిస్థితులెలా ఉన్నా సరే ఆ పరిస్థితులతో నిమిత్తం లేకుండా తాను నిర్దేశించుకున్న లక్ష్యం కోసం నిలబడ్డ నవతెలంగాణకు ప్రత్యేక విప్లవాభివందనాలు తెలిపారు. ప్రజలకు, శ్రామికులకు పాలకులిచ్చిన హామీలను ప్రశ్నించే సందర్భాల్లో ఆర్థిక ఇబ్బందులు ఎదురైనా, పాలకవర్గాల కోపానికి గురైనా, లక్ష్యాన్ని వీడకుండా ఎదురు నిలబడి పట్టుదలగా నవతెలంగాణ ముందుకెళ్తున్నదని ప్రశంసించారు. దేశంలో తరతరాలుగా సామాజిక అసమానతలు, కులవ్యవస్థ, కులవివక్ష, దాడులు, దౌర్జన్యాలు, హత్యలు, హత్యాకాండ, సాంఘిక బహిష్కరణలు, మహిళలపై లైంగికదాడులు, స్త్రీ-పురుష అసమానతల వ్యవస్థ కొనసాగుతున్నదని జాన్‌వెస్లీ గుర్తుచేశారు. మనువాదాన్ని, సామాజిక న్యాయానికి గొడ్డలిపెట్టు లాంటి పద్ధతులు, విధానాలను కేంద్ర ప్రభుత్వం ముందుకు తీసుకొస్తున్నదని ఆందోళన వ్యక్తం చేశారు. సంపద మాత్రం కొద్ది మంది సంపన్నులు, కార్పొరేట్లు, పెట్టుబడిదారులు, భూస్వాముల చేతుల్లో పోగై ఉందని తెలిపారు. అలాంటి వారే పాలకవర్గాలుగా కొనసాగుతున్నారని గుర్తుచేశారు. మరోవైపు పీడితుల పక్షాన ఉద్యమాలు, పోరాటాలు జరుగుతుంటే, ఆ పోరాటాలకు ఆలంబనగా ప్రజలను చైతన్యం చేసే హక్కుల పోరాటాలకు వార్తల రూపంలో నవతెలంగాణ తన వంతుగా అండగా నిలబడుతున్నదని తెలిపారు.

సమావేశంలో మాట్లాడుతున్న బివి రాఘవులు, తమ్మినేని వీరభద్రం

నేటినుంచి పాలిసెట్‌లో అంతర్గత స్లైడింగ్

ప్రజాశక్తి - హైదరాబాద్ బ్యూరో

రాష్ట్రంలో పాలిటెక్నిక్, డిప్లొమా, వ్యవసాయ, ఉద్యానవన, వెటర్నరీ కోర్సుల్లో 2025-26 విద్యాసంవత్సరంలో ప్రవేశాల కోసం నిర్వహించిన పాలిసెట్‌లో అంతర్గత స్లైడింగ్ (ఒకే కాలేజీలో కోర్సుల మార్పు) ప్రక్రియ శనివారం నుంచి ప్రారంభం కానుంది. ఈ మేరకు పాలిసెట్ ప్రవేశాల కన్వీనర్, సాంకేతిక విద్యాశాఖ కమిషనర్ శ్రీదేవసేన శుక్రవారం ఒక విడుదల శుక్ర, శనివారాల్లో పాలిసెట్ అభ్యర్థులు అంతర్గత స్లైడింగ్‌కు ఆప్షన్లను నమోదు చేయాలని సూచించారు. ఈనెల ఐదో తేదీ నాటికి సీట్ల కేటాయింపు ఉంటుందని వివరించారు. అలాట్‌మెంట్ ఆర్డర్‌ను డౌన్‌లోడ్ చేసుకుని ఈనెల ఆరో తేదీలోగా ఆ కాలేజీల్లో రిపోర్టు చేయాలని కోరారు.

కమ్యూనిస్టులే మాకు ఆదర్శం

- మేమూ ప్రజల పక్షమే
- నిజాన్ని నిర్భయంగా రాసే వారసత్వాన్ని కొనసాగించండి : మంత్రి పొంగులేటి

ప్రజాశక్తి - హైదరాబాద్ బ్యూరో

కాంగ్రెస్ ప్రభుత్వం 18 నెలల కాలంలో ఆద్యంతం ప్రజల పక్షమే వహించిందని రాష్ట్ర సమాచార, పౌరసంబంధాల శాఖల మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి అన్నారు. హైదరాబాద్‌లోని సుందరయ్య విజ్ఞాన కేంద్రంలో శుక్రవారం నిర్వహించిన నవతెలంగాణ పదో వార్షికోత్సవ సభలో ఆయన మాట్లాడుతూ కమ్యూనిస్టులు పేదల పక్షాన నిలిచి ప్రభుత్వం చేసే తప్పులను ప్రశ్నిస్తుంటారనీ, వారే తమకు ఆదర్శంగా తమకు ఆదర్శమని సీఎం అన్నారు. కనీస అవసరాలైన కూడు, గూడు, గుడ్డ కోసం కమ్యూనిస్టులు చేస్తున్న పోరాటాల స్ఫూర్తితో ప్రజా సంక్షేమాన్ని అమలు చేస్తున్నామని చెప్పారు. వామపక్ష భావజాల వ్యాప్తి కోసం, అట్టడుగు వర్గాల ప్రజల కన్నీళ్లను తుడిచేందుకు పని చేస్తున్న నవతెలంగాణ నిజాలను నిర్భయంగా రాయడంలో ముందుందని కొనియాడారు. స్వాతంత్రోద్యమ వారసత్వాన్ని పునికి పుచ్చుకున్న పత్రికగా ఎన్ని ఆటుపోట్లు ఎదురైనా ప్రజావాణిని వినిపిస్తోందని అన్నారు. గత సర్కార్ పదేండ్ల పాలనలో తమకు వ్యతిరేకంగా వార్తలు రాసే వారిని ఉక్కు పాదంతో అణచి వేసిందని ఆరోపించారు. అలాంటి నేపథ్యం ఉన్న బిఆర్‌ఎస్ ప్రతిపక్షంలోకి రాగానే.. సొంత పత్రికలు, టీవీ చానళ్లు, సోషల్ మీడియా వేదికగా అబద్దాలను ప్రచారం చేస్తోందని విమర్శించారు. విధాన పరంగా తమను విభేదించినా ఏనాడు పత్రికా స్వేచ్ఛకు భంగం కలిగించలేదని గుర్తు చేశారు. ఆర్థికంగా పరిస్థితులు సహకరించకపోయినా గత ప్రభుత్వం చేసిన మంచి పనులను కొనసాగిస్తూనే, అభివృద్ధి సంక్షేమ కార్యక్రమాలను పట్టుదలతో ప్రజలకు అందిస్తున్నామని చెప్పారు. “నవ తెలంగాణ పత్రిక మమ్మల్ని పొగడాల్సిన అవసరం లేదు. నిజాన్ని నిర్భయంగా రాసే ప్రక్రియ కొనసాగించండి. మేం చేసే తప్పులను పత్రికా పరంగా మా దృష్టికి తీసుకురండి. ప్రభుత్వ పరంగా మా సంపూర్ణ సహాయ సహకారాలను అందిస్తాం” అని మంత్రి పేర్కొన్నారు.

ప్రజాస్వామ్యాని నాలుగో స్తంభం మీడియా

ప్రజాస్వామ్యానికి మీడియా నాలుగో స్తంభమనిని రాష్ట్ర సమాచార, పౌరసంబంధాల శాఖ కమిషనర్ ప్రియాంక అన్నారు. నవ తెలంగాణ పదేండ్లుగా ఆ పేరును నిలబెట్టుకుంటోందని అభిప్రాయపడ్డారు. ప్రజలకు, ప్రభుత్వానకి వారధిగా పని చేస్తున్న పత్రికలు క్షేత్ర స్థాయిలో జరిగే తప్పులను వెలికి తీయడాన్ని స్వాగతిస్తున్నాననీ, అదే సందర్భంలో ఆ విభాగం యొక్క అధికారి వాదనను కూడా తెలుసుకోవాలని సూచించారు. సమాజంలోని నెగెటివ్ అంశాలతో పాటు పాజిటీవ్ అంశాలను కూడా రాయాలని ఆకాంక్షించారు. సాంకేతికత ఎంత పెరిగినా, ఎలాక్ట్రానిక్, డిజిటల్ మీడియా కొత్త పుంతలు తొక్కుతున్నా 90 శాతం మంది ప్రింట్ మీడియాను కదువుతున్నారని గుర్తు చేశారు.

మహారాజశ్రీ కాకినాడ 6వ అదనపు జిల్లా జడ్జి వారి కోర్టులో

O.S.No.49/2017

Between:-

D.భాగ్య లక్ష్మీ & వగైరాలు ...వాదులు

మరియు

R.S. నారాయణమ్మ మరియు వగైరాలు ...ప్రతివాదులు

D-5: కోటిపల్లి కల్పవల్లి భూభారతేశ్వరి W/o. సుభాకర్ C/o. శ్రీవిష్ణు, H.No.201 అఫ్రాన్ ఫ్రైడ్ రోడ్డు నెం.24 ఫేజు 1, పద్మా నగర్, చింతల్, హైదరాబాదు.

పై నంబరు దావాలో 5వ ప్రతివాది అయిన మీకు ఎన్ని మార్లు దావా సమన్లు పంపినను అందుకొనక త్రిప్పి వేయు చున్నారు. గాన యిందు మూలముగా మీకు తెలియ చేయునది ఏమనగా సదరు దావా శ్రీ కోర్టువారు మీ హాజరు నిమిత్తం ది. 02-09-2025వ తేదీకి వాయిదా వేసినారు. కావున సదరు తేదినాడు మీరు స్వయంగా గాని, మీ ప్లీడరు గారి ద్వారా గాని పై కోర్టు వారి ఎదుట **ఉదయం 10.30** గం||లకు హాజరు అయి అభ్యంతరములు యున్న తెలుపుకొనగలరు లేని యెడల సదరు దావా మీ పరోక్షములో నిర్ణయించ బడునని గ్రహించగలరు.

కె.వి.వి.చలపతి
అడ్వకేట్,
రామేశ్వరం,పెదపూడిమండలం
కాకినాడ కాకినాడ జిల్లా
1-08-25 సెల్.9848260426

కులగణన దేశానికే ఆదర్శం

- సిఎం రేవంత్ రెడ్డి

ప్రజాశక్తి -హైదరాబాద్ బ్యూరో

తెలంగాణ రాష్ట్రం చేపట్టిన కులగణన, ఒబిసిలకు 42 శాతం రిజర్వేషన్లు అమలు దేశానికే ఆదర్శమని సిఎం రేవంత్ రెడ్డి తెలిపారు. ది ప్రింట్ ఇండియాకు చెందిన ప్రముఖ జర్నలిస్ట్ శేఖర్ గుప్తాతో జరిగిన చర్చావేదికలో సిఎం పాల్గొన్నారు. ఈ మేరకు శుక్రవారం ముఖ్యమంత్రి ట్వీట్ చేశారు. రాహుల్‌గాంధీకి ప్రజల కోసం త్యాగం, కష్టపడే తత్వం, అంకితభావం ఉన్నాయనీ, ఆయన దేశం కోసం ధైర్యంగా, న్యాయంగా, అంకితభావంతో నిలబడడమే తనను కాంగ్రెస్‌లో చేరేందుకు స్ఫూర్తినిచ్చిందని తెలిపారు. దేశ అగ్రనాయకత్వమే మణిపూర్‌లో దుస్థితిలో ఉన్న ప్రజలను నిర్లక్ష్యం చేసిన సమయంలో రాహుల్ గాంధీ సందర్శించి అక్కడి ప్రజల్లో విశ్వాసాన్ని, నిబ్బరాన్ని కలుగజేశారని గుర్తుచేశారు. కులగణన చేసి ఒబిసిలకు 42 శాతం రిజర్వేషన్ కల్పించాలనే రాహుల్ గాంధీ కలను నిజం చేయడమే రాష్ట్ర ప్రభుత్వ లక్ష్యమని తెలిపారు.

‘హితం’లో ఫ్యాకల్టీ డెవలప్‌మెంట్ ప్రోగ్రామ్ సక్సెస్

ప్రజాశక్తి - హైదరాబాద బ్యూరో



హైదరాబాద్ ఇన్స్టిట్యూట్ ఆఫ్ టెక్నాలజీ అండ్ మేనేజ్మెంట్ ఆధ్వర్యంలో జరిగిన “టెక్నాలజీ , పాఠ్య పద్ధతుల ద్వారా ఇంగ్లీష్ బోధనలో మార్పులు” అనే అంశంపై ఫ్యాకల్టీ డెవలప్మెంట్ ప్రోగ్రామ్ (ఎఫ్‌డిపి) విజయవంతంగా ముగిసింది. జులై 28 నుంచి ఐదు రోజుల పాటు ఆన్‌లైన్‌లో సాగిన ఈ కార్యక్రమం శుక్రవారం ముగిసింది.హితం ఇంగ్లీష్ విభాగం, కేరళకు చెందిన ఎసిటి అకాడమీ సంయుక్తంగా ఈ కార్యక్రమాన్ని నిర్వహించారు. 21వ శతాబ్దపు విద్యార్థులకు అనుగుణంగా సమర్థవంత బోధనే ఈ కార్యక్రమం ముఖ్య ఉద్దేశ్యం.ప్రారంభ సమావేశంలో హితం డైరెక్టర్ డా. సోహమ్ సోహోని మాట్లాడుతూ, ఇంగ్లీష్ భాషా నైపుణ్యాన్ని పెంపొందించడంలో ఎఫ్‌డిపి ముఖ్యపాత్ర పోషిస్తుందన్నారు. అకాడమిస్టులు డా. సునిల్ దేర్, డా. విద్యా నాగ్రే డా. కేత్కీ షిండేలు రొబోటిక్స్, డేటా విశ్లేషణ, డిజిటల్ విద్య, తదితర అభ్యాసన పద్ధతులను వివరించారు. కార్యక్రమం చివరి రోజు శుక్రవారం జరిగిన ముగింపు కార్యక్రమంలో హితం ప్రిన్సిపల్ డా. ఎస్ అర్విండ్ మాట్లాడుతూ, ఎఫ్‌డిసిని విజయవంతంగా నిర్వహించిన అధ్యాపక బృందాన్ని అభినందించారు. 21వ శతాబ్దానికి అనుగుణంగా ఇంగ్లీష్ భాషా బోధనను పున్న నిర్వచించే ప్రయోజనాన్ని నెరవేర్చిందని చెప్పారు. ఈ కార్యాక్రమానికి 525 మంది జౌత్సాహకవంతులు హాజరయ్యారు.

లక్ష కోట్ల డాలర్ల తెలంగాణ ఆర్థిక వ్యవస్థ లక్ష్యం

- ఐటి శాఖ స్పెషల్ సెక్రటరీ సంజయ్ కుమార్

హైదరాబాద్ : తెలంగాణ రాష్ట్రాన్ని లక్ష కోట్ల డాలర్ల ఆర్థిక వ్యవస్థగా మార్చడమే లక్ష్యమని ఐటి శాఖ స్పెషల్ సెక్రటరీ సంజయ్ కుమార్ అన్నారు. శుక్రవారం హైదరాబాద్‌లో తెలంగాణ ప్రభుత్వం 3ఎఐతో ఒప్పందం కుదుర్చుకుంది. ఈ సందర్భంగా హైసియా సహకారంతో జిసిసిఎక్స్ హైదరాబాద్ సమ్మిట్‌ను నిర్వహించింది. దీనిలో ఎఐ అనలిటిక్స్, జెన్‌ఎఐ ఫ్రేమ్‌వర్క్‌తో విలువ సృష్టించడం, గవర్నెన్స్, నియంత్రణ ఫ్రేమ్‌వర్క్‌లపై చర్చలు జరిగాయి. ఈ సందర్భంగా సంజయ్ కుమార్ మాట్లాడుతూ.. కృత్రిమ మేధా (ఎఐ), క్వాంటం సాంకేతికలో తెలంగాణను గ్లోబల్ లీడర్‌గా మార్చేందుకు ఆర్అండ్‌డిపై దృష్టి పెడుతున్నామని అన్నారు. ‘ఎఐ-నేటివ్ జిసిసిలు పేరెంట్ సంస్థలకు ఆదాయ వృద్ధి, సామర్థ్యాన్ని పెంచుతున్నాయి. హైదరాబాద్‌లో జిసిసిల వేగవంతమైన విస్తరణ ఇక్కడ నిర్వహించబడుతున్న వ్యూహాత్మక పనులకు నిదర్శనం” అని 3ఎఐ సిఇఒ సమీర్ ధనరాజని అన్నారు. ఐటి పరిశోధన, ప్రభుత్వ మద్దతుతో నెక్స్ట్-జనరేషన్ కెపాబిలిటీ సెంటర్‌లకు హైదరాబాద్ కీలక గమ్యస్థానంగా నిలుస్తుందని హైసియా అధ్యక్షుడు ప్రశాంత్ నందెళ్ల పేర్కొన్నారు.

NOTICE

IN THE COURT OF THE CIVIL JUDGE (SENIOR DIVISION), TADEPALLIGUDEM

I.A.No.843/2024 and I.A.No.842/2024 and I.A.No.841/2024

IN

O.S.No.138/2016

Between:

1. Parimi Dinesh .. Petitioner/ Plaintiff

And

1. Parimi Bala Prabhakara Rao and others ...Respondents/defendants

To,

Respondent No.13 :

13. Thertla Venu Gopala Rao, S/o.Venkata Rao, Age 66 years, Hindu, Male, Propoerties, Flat No.101, Swathi enclave, Vital Rao Nagar Road, Gafoor Nagar, Madapur, Serilingampally Mandal, R.R. District Court, Telangana State.

Please take notice that the above suit is filed by the Petitioners/plaintiffs against the Respondents/defendants. The matter is posted for the appearance of the above Respondent No.13 on dt. **11-08-2025 from 10.30 A.M. onwards**, on which day you may appear in person or through your advocate and file your objections/pleadings if any. Otherwise, the matter will be adjudicated according to law in your absence.

G.Syama Prasad Mukherjee,
Tadepalligudem. **N.Surya Mani,** Advocates,
Date: 30-07-2025 Tadepalligudem.

బిసి విద్యార్థుల స్కాలర్‌షిప్‌లు తక్షణమే విడుదల చేయాలి

- ఎమ్మెల్సీ శ్రవణ్

ప్రజాశక్తి - హైదరాబాద్ బ్యూరో

బిసి విద్యార్థుల స్కాలర్‌షిప్‌లు, ఫీజు రీయింబర్స్‌మెంట్ బకాయిలను వెంటనే విడుదల చేయాలని బీఆర్‌ఎస్ ఎమ్మెల్సీ దాసోజు శ్రవణ్ డిమాండ్ చేశారు. విద్యార్థుల సమస్యలు వెంటనే పరిష్కరించాలని డిమాండ్ చేస్తూ హైదరాబాద్‌లోని ఇందిరా పార్క్ వద్ద బిసి విద్యార్థి సంఘం ఆధ్వర్యంలో నిర్వహించిన ధర్నాలో పాల్గొని సంఘీభావం తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఏండ్ల తరబడి స్కాలర్ షిప్‌లు, ఫీజు రీయింబర్స్‌మెంట్ రాక పేద కుటుంబాలు ఆర్థికంగా ఇబ్బందులు పడుతున్నారని ఆందోళన వ్యక్తం చేశారు. బిసి విద్యార్థుల భవిష్యత్ విషయంలో సర్కార్ నిర్లక్ష్యం వహిస్తోందని ఆరోపించారు. ప్రభుత్వం వెంటనే స్పందించకుంటే రాష్ట్ర వ్యాప్తంగా ఉద్యమం ఉధృతమవుతుందని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో మాజీ బిసి కమిషన్ చైర్మన్ వకాలబరణం కృష్ణమోహన్ పాల్గొన్నారు.

బిసి రిజర్వేషన్లపై కేంద్ర ప్రభుత్వ వైఖరి అప్రజాస్వామికం

- టిజెఎస్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి పల్లె వినయ్ కుమార్

ప్రజాశక్తి - హైదరాబాద్ బ్యూరో

బిసి రిజర్వేషన్లపై కేంద్ర ప్రభుత్వ వైఖరి అప్రజాస్వామికమని టిజెఎస్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి పల్లె వినయ్ కుమార్ విమర్శించారు. శుక్రవారం హైదరాబాద్‌లోని పార్టీ రాష్ట్ర కార్యాలయంలో ఆయన మీడియా సమావేశంలో మాట్లాడారు. బిసి రిజర్వేషన్లకు చట్టబద్ధత కల్పించాల్సిన బాధ్యత కేంద్ర ప్రభుత్వంపై ఉందని గుర్తుచేశారు. బిసి బిల్లు జాప్యం చేయడం సమాఖ్య స్ఫూర్తికి విరుద్ధమని ఆగ్రహం వ్యక్తం చేశారు. ఈ విషయంలో బిజెపి చేస్తున్న వాదన అసంబద్ధమని కొట్టిపారేశారు. ద్వంద వైఖరి ప్రదర్శిస్తూ ప్రజలను తప్పుదోవ పట్టిస్తున్నారని విమర్శించారు. బిఆర్‌ఎస్ పార్టీ కూడా ఈ విషయంలో స్పష్టమైన వైఖరి ప్రకటించడం లేదని ఆక్షేపించారు. ఈ సమావేశంలో టిజెఎస్ రాష్ట్ర ఉపాధ్యక్షులు అంబటి శ్రీనివాస్, ప్రధాన కార్యదర్శులు నిజ్జన రమేష్, గోపగాని శంకర్ రావు తదితరులు పాల్గొన్నారు.

కేటాయించిన 1.70 లక్షల మెట్రిక్ టన్నుల యూరియా ఇవ్వండి

- కేంద్రానికి వ్యవసాయ శాఖ విజ్ఞప్తి

ప్రజాశక్తి -హైదరాబాద్ బ్యూరో

ఆగస్టు మాసానికి కేంద్ర ప్రభుత్వం రాష్ట్రానికి కేటాయించిన 1.70 లక్షల మెట్రిక్ టన్నుల యూరియాను తక్షణమే విడుదల చేయాలని వ్యవసాయ శాఖ విజ్ఞప్తి చేసింది. శుక్రవారం హైదరాబాద్ వ్యవసాయ శాఖ రాష్ట్ర కార్యాయలంలో ఆ శాఖ డైరెక్టర్ బి.గోపి ఆయా కంపెనీ ప్రతినిధులతో సమావేశమయ్యారు. కేంద్ర ప్రభుత్వం కేటాయించిన విధంగా కంపెనీలు సకాలంలో యూరియా సరఫరా చేయాలని కోరారు. ప్రణాళికను ఈ నెల 20లోపు అమలు చేయాలని సూచించారు. ఆగస్టు మాసంలో యూరియా వినియోగం ఎక్కువగా ఉంటుందని తెలిపారు. ఎరువుల సరఫరాలో ట్యాగింగ్, లింకింగ్‌కు పాల్పడవద్దని కంపెనీలకు సూచించారు. యూరియా విచక్షణారహితంగా వాడకుండా డీలర్ల ద్వారా అవగాహనా కార్యక్రమాలను చేపట్టాలని చెప్పారు. ఎరువుల సరఫరాను డిఎఒ నిరంతరం పర్యవేక్షించాలని ఆదేశించారు. బల్క్‌సేల్స్, బోర్డర్ తనిఖీలు బ్లాక్ మార్కెటింగ్‌ను అరికట్టే విధంగా చర్యలు తీసుకోవాలనీ, ఎవరైనా అతిక్రమిస్తే అటువంటి వారిపై కఠిన చర్యలు తీసుకోవాలని కోరారు. సమావేశంలో మార్క్‌ఫెడ్ ఎమ్‌డీ శ్రీనివాసరెడ్డి, అదనపు వ్యవసాయ డైరెక్టర్ కె.విజయకుమార్, జేడీఏ బాలు, సంబంధిత అధికారులు, కంపెనీ ప్రతినిధులు పాల్గొన్నారు.

ఫారం జి

పశ్చిమ గోదావరి జిల్లా వద్ద ఆగ్రో- ఇండస్ట్రీ లో పని చేస్తున్న మెసర్స్.వంశీ తేజ మోడ్రన్ రైస్ మిల్ ప్రైవేట్ లిమిటెడ్ యొక్క ఆసక్తి వ్యక్తీకరణ కొరకు ఆహ్వానం

(ఇన్సాల్వెన్సీ అండ్ బాంక్రప్టసీ బోర్డ్ ఆఫ్ ఇండియా (కార్పొరేట్ వ్యక్తుల కొకు ఇన్సాల్వెన్సీ రిసొల్యూషన్ ప్రక్రియ) యొక్క రెగ్యులేషన్ 36ఎ లోని సబ్ రెగ్యులేషన్ (1) క్రింద)

	సంబంధిత వివరాలు	
1.	కార్పొరేట్ రుణగ్రస్తుని పేరు తో పాటు పాన్/ సిఐఎన్/ ఎల్ఎల్‌పి నం.	వంశీ తేజ మోడ్రన్ రైస్ మిల్ ప్రైవేట్ లిమిటెడ్ సిఐఎన్ : U15122AP2012PTC080350 పాన్ : AAECV0177C
2.	నమోదిత కార్యాలయం చిరునామా	డో.నం.3-249, కోడేరు-తాడేపల్లిగూడెం రాష్ట్ర హైవే, ఆలమూరు, పెనుమంత్ర మండలం, ఆంధ్రప్రదేశ్, ఇండియా-534126.
3.	వెబ్‌సైట్ యొక్క యుఆర్ఎల్	https://vtmrmpl.stellarinsolvency.com/
4.	స్థిర ఆస్తులలో ఎక్కువ భాగం ఉన్న ప్రదేశం యొక్క వివరాలు	2020-21 ఆర్థిక సంవత్సరంలో రైస్ మిల్లు/ఫ్యాక్టరీని మూడవ పక్షానికి విక్రయించారు. మిగిలిన నామ మాత్రమేపు ఆస్తులు డో.నం.3-249, కోడేరు-తాడేపల్లిగూడెం రాష్ట్ర హై వే, ఆలమూరు, పెనుమంత్ర మండలం, ఆంధ్రప్రదేశ్, ఇండియా-534 126 వద్ద ఉన్నవి.
5.	ప్రధాన ఉత్పత్తులు/సేవల స్థాపిత సామర్థ్యం	ఎన్/ఎ, 2020-21 ఆర్థిక సంవత్సరంలో రైస్ మిల్లు/ఫ్యాక్టరీని మూడవ పక్షానికి విక్రయించారు.
6.	గత ఆర్థిక సంవత్సరంలో అమ్ముడైన ప్రధాన ఉత్పత్తులు/ సేవల పరిమాణం మరియు విలువ	ఎన్/ఎ, 31-03-2025 నాటికి దాని చివరిగా అందుబాటులో ఉన్న ఆర్థిక నివేదికల నుండి స్పష్టంగా కనిపిస్తున్నట్లుగా కంపెనీలో కార్యకలాపాల నుండి ఎటువంటి ఆదాయం లేదు.
7.	ఉద్యోగులు/కార్మికుల సంఖ్య	ఎన్/ఎ, సమాచారం అందుబాటులో ఉన్నంత వరకు ఉద్యోగులు/ కార్మికులు లేరు.
8.	చివరిగా అందుబాటులో ఉన్న రెండు సంవత్సరాల ఆర్థిక నివేదికలు (షెడ్యూల్‌లతో సహా) తో పాటు మరిన్ని వివరాలు, రుణదాతల జాబితాలు యుఆర్ఎల్ వద్ద అందుబాటులో ఉన్నాయి:	వివరాల కొరకు, దయచేసి ip.vamseetejaricemill@gmail.com వద్ద సంప్రదించగలరు. వెబ్‌సైట్ : https://vtmrmpl.stellarinsol vency.com/ ను సందర్శించగలరు.
9.	కోడ్ యొక్క సెక్షన్ 25(2) (హెచ్) క్రింద పరిష్కార దరఖాస్తుదారులకు అర్హత యుఆర్ఎల్‌లో అందుబాటులో ఉంది :	వివరాల కొరకు, దయచేసి ip.vamseetejaricemill@gmail.com వద్ద సంప్రదించగలరు. వెబ్‌సైట్ : https://vtmrmpl.stellarinsolvency.com/ ను సందర్శించగలరు.
10.	ఆసక్తి వ్యక్తీకరణ స్వీకరణకు చివరి తేది	18 ఆగస్టు, 2025
11.	సంభావ్య పరిష్కార దరఖాస్తుదారుల తాత్కాలిక జాబితా జారీ తేది	27 ఆగస్టు, 2025
12.	తాత్కాలిక జాబితాకు అభ్యంతరాలు సమర్పించడానికి చివరి తేది	01 సెప్టెంబరు, 2025
13.	సంభావ్య రిజల్యూషన్ దరఖాస్తుదారుల తుది జాబితా జారీ తేది	11 సెప్టెంబరు, 2025
14.	సమాచార మెమోరాండం జారీ చేసిన తేది, మూల్యాంకన మాతృక మరియు పరిష్కార అభ్యర్థన కాబోయే పరిష్కార దరఖాస్తుదారులకు ప్రణాళికలు	16 సెప్టెంబరు, 2025
15.	పరిష్కార ప్రణాళికలను సమర్పించడానికి చివరి తేది	16 అక్టోబర్ 2025
16.	ఐఓఐ సమర్పించడానికి ఇమెయిల్ ఐడిని ప్రాసెస్ చేయండి	ip.vamseetejaricemill@gmail.com
17.	కార్పొరేట్ రుణగ్రహీత యొక్క వివరాలు ఎమ్ఎస్ఎమ్ఇ గా రిజిస్ట్రేషన్ స్థితి	ఎన్/ఎ

సం/-
శ్రీ.కంభంమెట్టు శ్రీవంశీ
రిసొల్యూషన్ ప్రొఫెషినల్
ఐబిబిఐ రిజి.నం.: IBBI/IPA-001/IP-P00664/2017-2018/11141
ఎఎఫ్ఎ 31.12.2025 వరకు చెల్లుతుంది
నమోదిత చిరునామా : ఫ్లాట్ నం.ఎ-85, ఫ్లాట్ నం.డిఎక్స్-4, శ్రీ వరసిద్ధి నివాస్, రోడ్డు నం.11, సాయి బాబా గుడి ఎదురు, జూబ్లీ హిల్స్, హైదరాబాద్, తెలంగాణ-500033.
వంశీ తేజ మోడ్రన్ రైస్ మిల్ ప్రైవేట్ లిమిటెడ్ కొరకు- సిఐఆర్‌పి క్రింద
ప్రదేశం:హైదరాబాద్
తేది:02.08.2025

यूनियन बैंक ऑफ इंडिया Union Bank of India

అస్సెట్ రికవరీ బ్రాంచి (79170), విజయవాడ, 4వ అంతస్తు, ఆంధ్రా బ్యాంక్ బిల్డింగ్, ఆర్.ఆర్. అప్పారావు వీధి, విజయవాడ, ఆంధ్రప్రదేశ్-520001.
E-mail: arb.vijayawada@unionbankofindia.bank

ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంటరెస్ట్ చట్టము 2002 యొక్క సెక్షన్ 13(2) ప్రకారము (SARFAESI ACT) డిమాండ్ నోటీసు

To: ఋణగ్రహీతలు: 1. మెస్సర్స్ ఆర్.ఎన్.ఆర్ ఇంపోర్ట్స్ & ఎక్స్‌పోర్ట్స్, రో హౌస్ నెం.8, 1వ లైను, నవభారత్ నగర్, రింగ్ రోడ్, గుంటూరు-522007, **2. ఆర్ మాధవి లత (మేనేజింగ్ పార్టనర్),** రో హౌస్ నెం.8, 1వ లైను, నవభారత్ నగర్, రింగ్ రోడ్, గుంటూరు-522007, **3. ఆర్ మాధవి లత (మేనేజింగ్ పార్టనర్), భర్త: దేవరపల్లి శశికాంత్,** ఫ్లాట్ నెం.601, ప్లాట్ నెం.65/ఏ2, ద్వారకామయి మ్యాన్షన్, భాగ్యనగర్ కాలని, కూకట్‌పల్లి, హైదరాబాద్, తెలంగాణ, **4. ఆర్ మాధవి లత (మేనేజింగ్ పార్టనర్), భర్త: దేవరపల్లి శశికాంత్,** ఫ్లాట్ నెం.206, ఇ వెన్యూ అపార్ట్‌మెంట్స్, రోడ్ నెం.14, బంజార హిల్స్, హైదరాబాద్, తెలంగాణ. **5. శ్రీ వట్టిపల్లి రవీందర్‌రెడ్డి (పార్టనర్), తండ్రి: శ్రీ వెంకటరెడ్డి,** 7-5-46, వెంకటేశ్వర కాలని, మహబూబ్‌నగర్, తెలంగాణ-509001. **6. శ్రీమతి గింజుపల్లి అరుణకుమారి (పార్టనర్), తండ్రి: శ్రీ వీరయ్య చౌదరి,** డి.నెం.1-77, పులుసూర్, పెదనందిపాడు, గుంటూరు-522235.

అయ్యా / అమ్మా,

విషయం : సెక్షన్ 13(2), సెక్షన్ 13(3)తో చదవబడు సెక్యూరిటైజేషన్ అండ్ రీకన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ అసెట్స్ అండ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంటరెస్ట్ యాక్ట్ 2002 క్రింద నోటీసు.

ఇందుమూలముగా మీకు తెలియజేయునది ఏమనగా చిరునామాదారు నెం.1 వ వారు మా **గుంటూరు మెయిన్ బ్రాంచ్(01501)** నుండి క్రింద తెలిపిన ఋణసౌకర్యమును పొంది యున్నారు మరియు బకాయిలు/వాయిదాలు/వడ్డీలు చెల్లించుటలో మరియు ఖాతాలను సంతృప్తికరంగా నిర్వహించుటలో విఫలమైనందున RBI మార్గదర్శకాల ప్రకారం మీ ఖాతాను **28-07-2019** న నిరర్థక ఆస్తిగా(NPA) వర్గీకరించబడినది. **తేది.30-06-2025** నాటికి మీ ఋణ ఖాతాల బకాయి మొత్తము **రూ.20,90,72,821.30 పై|| (అక్షరాల ఇరవై కోట్ల తొంబై లక్షల డెబ్బై రెండు వేల ఎనిమిది వందల ఇరవై ఒక్క రూపాయలు మరియు పైసలు ముప్పై మాత్రమే)** మరియు తదుపరి జకమూడు వడ్డీ మరియు ఇతరఖర్చులు బ్యాంకు వారు అనేకమార్లు విన్నపములు చేసినప్పటికీ మీరు మీ ఖాతాలోని బకాయి మొత్తములను చెల్లించలేదు. పైన పేర్కొన్న ఖాతాలకి సంబంధించి మీలో నెం.1 నుండి బ్యాంక్‌కి చెల్లించవలసిన బకాయి మొత్తం వివరాలు దిగువ వివరించబడినవి.

సౌకర్యము	మంజూరు చేయబడిన మొత్తం	బకాయి మొత్తం	ది.30-06-2025 నాటికి వడ్డీ & ఇతర ఖర్చులతో బకాయి మొత్తం
ఓసిసిజిఎన్	రూ.2,00,00,000.00	రూ.1,84,62,865.36	రూ.3,73,25,508.2
పిసిఆర్‌ఆర్‌పి	రూ.10,00,00,000.00	రూ.9,11,00,000.00	రూ.9,11,00,000.00
టిఎల్‌ఓటిహెచ్	రూ.4,20,00,000.00	రూ.4,46,88,682.90	రూ.8,06,47,313.14
మొత్తం	రూ.16,20,00,000.00	రూ.15,42,51,548.30	రూ.20,90,72,821.30

బ్యాంక్‌కు చెల్లించవలసిన సొమ్ము లేదా బకాయిలను తిరిగి చెల్లించుటకు మీరు పత్రాలను సమర్పించి సెక్యూరిటి వడ్డీని సృష్టించి ఉన్నారు.

ఆస్తి యొక్క వివరములు : ఆస్థి నెం.1: తెలంగాణ, మహబూబ్‌నగర్ జిల్లా, తిమ్మసానిపల్లి గ్రామం, యర్రవల్లి గ్రామ పంచాయతి పరిధిలోని సర్వే నెం.5/ఎ/1 నందలి **శ్రీ వట్టిపల్లి రవీందర్ రెడ్డి, తండ్రి: వెంకటరెడ్డి** పేరుతో గల 14,157 చ||గ||లు లేదా ఎ.2 37 గుంటలకు సమానమైన భూమికి సంబందించిన యావదాస్తి. **దీనికి హద్దులు:(ది.19-06-2001 నాటి విక్రయ దస్తావేజు నెం.2135/2001 ప్రకారం) తూర్పు:** గుండ్యాల్ వెంకటయ్య భూమి మరియు కె.రాములు భూమి, **పడమర:** సర్వే నెం.5/ఎ/1లోని కె.వేణు గోపాల్ యొక్క భూమి, **ఉత్తరం:** కె.నాగయ్య భూమి, **దక్షిణం:** దావీదు భూమి.

ఆస్థి నెం.2: తెలంగాణ, మహబూబ్‌నగర్ జిల్లా, భూత్‌పూర్ గ్రామం మరియు మండలం సర్వే నెం.251/10 నందలి **శ్రీ వట్టిపల్లి రవీందర్ రెడ్డి, తండ్రి: వెంకటరెడ్డి** పేరుతో గల ఎ.4.00 విస్తీర్ణము గల వ్యవసాయేతర భూమికి సంబందించిన యావదాస్తి. **దీనికి హద్దులు:(ది.24-11-1982 నాటి విక్రయ దస్తావేజు నెం.995/82 ప్రకారం) తూర్పు:** సర్వే నెం.251/10లోని మిగిలిన భూమి, **పడమర:** సర్వే నెం.251/15లోని భూమి, **ఉత్తరం:** సర్వే నెం.251/10లోని మిగిలిన భూమి, **దక్షిణం:** సర్వే నెం.251/16లోని భూమి.

కావున మీరు సెక్యూరిటైజేషన్ అండ్ రీకన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ అసెట్స్ అండ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంటరెస్ట్ యాక్ట్ 2002 లోని సెక్షన్ 13(2) ప్రకారం **రూ.20,90,72,821.30 పై|| (అక్షరాల ఇరవై కోట్ల తొంబ్బై లక్షల డెబ్బైరెండు వేల ఎనిమిది వందల ఇరవై ఒక్క రూపాయలు మరియు పైసలు ముప్పై మాత్రమే)** మీరు అమలు చేసిన లోన్ డాక్యుమెంట్‌ల నిబంధనలు మరియు షరతుల ప్రకారం కాంట్రాక్చువల్ రేటుతో తదుపరి జమకూడు వడ్డీ మరియు ఛార్జీలు ఈ నోటీసు తేదీ నుండి **60 దినముల లోపల** పైన నుదహరించిన మొత్తము మరియు వడ్డీ కలిపి చెల్లించవలసినదిగా కోరటమైనది. లేనియెడల బ్యాంకువారు పైన పేర్కొనబడిన చట్టం ద్వారా పొందిన ఏదైనా లేదా అన్ని హక్కులను అమలు చేయడం ద్వారా పైన పేర్కొన్న ఆస్తులను వినియోగించరాదు.

సదరు చట్టం యొక్క సెక్షన్ 13(13) ప్రకారం ఈ నోటీసు పొందిన అనంతరం మీరు పైన చెప్పబడిన ఆస్తులను సాధారణ వ్యాపార కార్యకలాపాలు తప్ప బ్యాంకు వారి అనుమతి లేకుండా విక్రయించరాదు మరియు లావాదేవీలు జరుపరాదు. సదరు సెక్షన్‌లో నిబంధనలలో ఏవిధమైన అతిక్రమణ జరిగిన తీవ్ర పరిణామాలకు దారి తీస్తుందని గమనించగలరు.

SARFAESI చట్టములోని సెక్షన్ 13 యొక్క సబ్ సెక్షన్ (8) ప్రకారం ఋణగ్రహీత తనఖా ఆస్తిని గడువులోపల విడిపించుకొనుటకు గాను దృష్టిసారించవలసి ఉన్నది.

గమనిక : పూర్వం ది.01-08-2019 న జారీచేసిన డిమాండ్ నోటీసును ఉపసంహరించడమైనది.

స్థలం : విజయవాడ, తేది: 21-07-2025 సం/- అధీకృత అధికారి,యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియా.

DECCAN POLYPACKS LIMITED

Regd. Office & Works : Plot No. A-40, Road No. 7, IDA Kukatpally, Hyderabad-37, Telangana.

KEY FINANCIAL HIGHLIGHTS OF STANDALONE UNAUDITED FINANCIAL RESULTS

(Rs. in Lakhs except earning per share data)

S. No.	Particulars	Quarter Ended			Year Ended	
		30.06.2025	31.03.2025	30.06.2024	31.03.2025	31.03.2024
1.	Total Income from Operations	-	111.97	-	111.97	2.14
2.	Net Profit / (Loss) for the period (before Tax, Exceptional and / or Extraordinary items)	-29.08	93.19	-0.72	90.52	-4.58
3.	Net Profit / (Loss) for the period before tax (after Exceptional and / or Extraordinary items)	-29.08	93.19	-0.72	90.52	-4.58
4.	Net Profit / (Loss) for the period after Tax (after exceptional/ or Extraordinary items)	-29.08	93.19	-0.72	90.52	-4.58
5.	Total comprehensive income for the period [Comprising Profit / (Loss) for the period (after tax) and Other Comprehensive income (after tax)]	-29.08	93.19	-0.72	90.52	-4.58
6.	Equity Share Capital	211.50	211.50	211.50	211.50	211.50
7.	Reserves (excluding Revaluation Reserve) as shown in the Audited Balance Sheet of the previous year	-	-	-	-	-
8.	Earnings per Share (of Rs. 10/- each) (for continuing and discontinued operations)					
	1. Basic	-1.37	-4.41	-0.03	4.28	-0.22
	2. Diluted	-1.37	-4.41	-0.03	4.28	-0.22

Notes:

1. The above is an extract of the detailed format of Unaudited Standalone Financial Results of the Company for the quarter ended 30th June, 2025, filed with stock Exchange under Regulation 33 of the SEBI (Listing and other Disclosure Requirements) Regulations, 2015
2. These above results were reviewed by the Audit Committee and were thereafter approved by the Board of Directors at their meeting held on 10-08-2025.
3. As the Company has suspended it's manufacturing operations and has sold of its land, buildings and manufacturing facilities and in the absence of final action plan / affairs and operations of the Company, the Financial Statements of the Company have not been prepared on a going concern basis. These Financial Statements/results have been prepared on a realisable value basis.
4. The previous financial period figures have been re-grouped/re-arranged/re-stated wherever considered necessary.

For **Deccan Polypacks Limited**

Sd/-
DRSP RAJU
DIRECTOR
DIN : 00306612

Place: Hyderabad
Date: 01.08.2025

జనవరి నుంచి వైటిపిఎస్‌లో విద్యుదు ఉత్పత్తి

- డిసెంబర్ వరకు అన్ని యూనిట్లూ పూర్తవ్వాలి
- ఒకటో యూనిట్ జాతికి అంకితం చేసిన భట్టి, మంత్రులు

అభివృద్ధి పనులను ప్రారంభిస్తున్న డిప్యూటీ సిఎం భట్టి, మంత్రులు

ప్రజాశక్తి - హైదరాబాద్ బ్యూరో

డిసెంబర్ వరకు యాదాద్రి థర్మల్ పవర్‌స్టేషన్‌లోని అన్ని యూనిట్లనూ పూర్తిచేసి 2026 జనవరి నుంచి పూర్తిస్థాయిలో విద్యుత్ అందించేందుకు చర్యలు తీసుకుంటామని ఉపముఖ్యమంత్రి మంత్రి మల్లు భట్టి విక్రమార్క, మంత్రులు తెలిపారు. నల్లగొండ జిల్లా దామరచర్ల మండలం వీర్లపాలెం వద్ద ఉన్న యాదాద్రి థర్మల్ పవర్‌స్టేషన్‌లో 800 మెగావాట్ల విద్యుత్ సామర్థ్యం కలిగిన స్టేజ్-1లోని ఒకటో యూనిట్‌ను శుక్రవారం జాతికి అంకితం చేశారు. మంత్రులు ఉత్తమ్‌కుమార్‌రెడ్డి, కోమటిరెడ్డి వెంకటరెడ్డి, అడ్లూరి లక్ష్మణ్‌కుమార్, రాష్ట్ర శాసనమండలి చైర్మన్ గుత్తా సుఖేందర్‌రెడ్డితో కలిసి రూ.970 కోట్లతో వైటీపీఎస్ ఆవరణలో నిర్మించనున్న ఇంటిగ్రేటెడ్ టౌన్‌షిప్ పనులకు శంకుస్థాపన చేశారు. వనమహోత్సవంలో భాగంగా మొక్కలు నాటారు. అనంతరం వైటిపిఎస్ సమావేశ మందిరంలో నిర్వహించిన సమీక్షా సమావేశంలో డిప్యూటీ సిఎం మాట్లాడుతూ.. నిర్దేశించిన సమయంలోగా అన్ని యూనిట్ల ద్వారా విద్యుత్ అందించేందుకు వైటీపీఎస్ అధికారులు ప్రాధాన్యత క్రమంలో పనులను విభజించుకుని పూర్తి చేయాలని ఆదేశించారు. ఏడాది కాలంలోనే స్టేజ్-1లోని రెండు యూనిట్లను పూర్తి చేసి విద్యుత్ అందించడం పట్ల వైటిపిఎస్ అధికారులు, సిబ్బందిని అభినందించారు. అంతర్జాతీయ ప్రమాణాలతో పాఠశాల, ఆస్పత్రులు నిర్మించి పరిసర ప్రాంతాల ప్రజలకు మేలు జరిగేలా చూడాలని చెప్పారు. పవర్ ప్లాంట్ ఆవరణలో డీఏవీ పాఠశాల ఏర్పాటుకు ప్రతిపాదనలు సిద్ధం చేసినట్టు అధికారులు ఆయన దృష్టికి తీసుకురాగా.. యంగ్ ఇండియా రెసిడెన్షియల్ పాఠశాలను పవర్ ప్లాంట్‌లో ఏర్పాటు చేసేందుకు చర్యలు తీసుకోవాలని సూచించారు. ఆస్పత్రి నిర్మాణం, అంబులెన్స్ ఏర్పాటు చేయాలన్నారు. బొగ్గు లారీలు, బూడిద లారీలతో రోడ్లు దెబ్బతిన్న కారణంగా.. యుద్ధ ప్రాతిపదికన సీసీ రోడ్ల నిర్మాణం చేయాలని, ఇందుకు సంబంధించి నష్టపరిహారం, భూసేకరణ పనులు వెంటనే పూర్తి చేయాలని తెలిపారు.

నీటిపారుదల, పౌర సరఫరాల శాఖ మంత్రి ఉత్తమ్‌కుమార్‌రెడ్డి మాట్లాడుతూ.. తాను పార్లమెంటు సభ్యుడిగా ఉన్న సమయంలోనే విష్ణుపురం డబుల్ రైల్వే లైన్ మంజూరైందని, అయితే ఇప్పటివరకు పనులు పూర్తి కాలేదని, త్వరితగతిన పనులు పూర్తి చేయాలని కేంద్రాన్ని కోరారు. 93 కిలోమీటర్ల డబుల్ లైన్ రైల్వే పనులకు కేంద్ర ప్రభుత్వం నుంచి సరైన నిధులు రానందున ఆలస్యం అవుతున్నట్టు తెలిపారు. రోడ్లు, భవనాలు, సినిమాటోగ్రఫీ శాఖల మంత్రి కోమటిరెడ్డి వెంకట్‌రెడ్డి మాట్లాడుతూ.. రహదారుల పూర్తికి రూ.280 కోట్లు మంజూరు చేయడమే కాక క్లియరెన్స్ ఇచ్చినట్టు తెలిపారు. మిర్యాలగూడ ఎమ్మెల్యే బత్తుల లక్ష్మారెడ్డి మాట్లాడుతూ.. మిర్యాలగూడ నియోజకవర్గంలో ప్రవర్ ప్రాజెక్టు ఏర్పాటు చేసినప్పటికీ సామాజిక బాధ్యతగా చుట్టుపక్కల గ్రామాల ప్రజలకు ప్రాజెక్టు నుంచి ఎలాంటి సహకారమూ అందించడం లేదని ఆవేదన వ్యక్తం చేశారు.

రాష్ట్ర ఇంధన శాఖ ప్రిన్సిపల్ సెక్రెటరీ నవీన్ మిట్టల్ మాట్లాడుతూ.. గత ప్రభుత్వ హయాంలో సీఎస్ఆర్ కింద నిధులు విడుదల చేశామని, ప్రస్తుత ప్రభుత్వం వచ్చిన తర్వాత రూ.పది కోట్లు ఇచ్చినట్టు తెలిపారు. వైటీపీఎస్‌లోని అన్ని విభాగాల్లో లాగ్ బుక్ ఆన్‌లైన్‌లో నమోదు తప్పనిసరిగా చేయాలన్నారు. ప్రతి ఉద్యోగి కార్డుతోనే యాక్సెస్ అయ్యేవిధంగా చర్యలు తీసుకోవాలని, అన్ని యూనిట్లలో పాటించే ప్రోటోకాల్‌ను పైచార్ట్‌లు ఏర్పాటు చేయాలని సూచించారు. రాష్ట్ర జెన్కో సీఎండీ డాక్టర్ హరీష్ పవర్ పాయింట్ ప్రజెంటేషన్ ద్వారా వైటీపీఎస్ ప్రస్తుత పరిస్థితిని వివరించారు. వైటీపీఎస్‌కు సంబంధించి రెండు యూనిట్లను పూర్తి చేయడం జరిగిందని, స్టేజి-2లో ఉన్న మూడు యూనిట్లు ఇదివరకే నిర్దేశించిన క్యాలెండర్ ప్రకారం పూర్తి చేస్తామని, కంట్రోల్ యూనిట్లు, రైల్వే లైన్, ఇతర పనులపై వివరించారు. ఈ కార్యక్రమంలో శాసనమండలి సభ్యులు శంకర్‌నాయక్, నెల్లికంటి సత్యం, కలెక్టర్ ఇలా త్రిపాఠి, ఎస్‌పి శరత్ చంద్రపవర్, హైడల్ డైరెక్టర్ బాలరాజు, కోల్ డైరెక్టర్ నాగయ్య, థర్మల్ డైరెక్టర్ వై రాజశేఖర్ రెడ్డి, జెన్కో సివిల్ డైరెక్టర్ అజయ్, జెన్‌కో హెచ్‌ఆర్ డైరెక్టర్ వి.కుమార్‌రాజు పాల్గొన్నారు.

మిగులు జలాలుంటే బనకచర్ల డిపిఆర్ వెనక్కెందుకు పంపారు?

- మాజీ మంత్రి హరీశ్‌రావు

ప్రజాశక్తి -హైదరాబాద్ బ్యూరో

మిగులు జలాలు అనేవి నిజంగా ఉంటే కేంద్ర ప్రభుత్వ సంస్థలు ఎందుకు ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం సమర్పించిన డిపిఆర్‌ను వెనక్కి తిప్పి పంపాయని? మాజీ మంత్రి, బిఆర్ఎస్ ఎమ్మెల్యే హరీశ్ రావు ప్రశ్నించారు. శుక్రవారం హైదరాబాద్‌లోని తెలంగాణ భవన్‌లో నిర్వహించిన మీడియా సమావేశంలో ఆయన మాట్లాడారు. పోలవరం అథారిటీ, గోదావరి బోర్డు, సిడబ్ల్యుసి, ఎన్విరాన్ మెంట్ సంస్థలు ఎందుకు బనకచర్ల డిపిఆర్‌ను తిరస్కరించాయో చెప్పాలని డిమాండ్ చేశారు. మిగులు జలాలు ఉన్నాయని ఎవరు చెప్పారు? ఉంటే ఎపికి ఎన్ని, తెలంగాణకు ఎన్ని కేటాయించారో చెప్పాలి? అని ఆయన ప్రశ్నించారు. ఉమ్మడి ఆంధ్రప్రదేశ్‌లో కాంగ్రెస్ నాయకుల మౌనం వల్లే తెలంగాణకు అన్యాయం జరిగిందని తెలిపారు. అప్పటిలాగే నీళ్లు తీసుకుపోతే చూస్తూ ఊరుకునేది లేదని హరీశ్ రావు హెచ్చరించారు.

బనకచర్ల ప్రాజెక్టును అడ్డుకోవడంలో కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు విఫలమయ్యాయని హరీశ్ రావు విమర్శించారు. సిఎం రేవంత్ రెడ్డి చంద్రబాబుకు వంత పాడుతున్నారని ఆయన ఆరోపించారు. సిఎం రేవంత్ రెడ్డి లోపాయికారి ఒప్పందం చేసుకున్నందునే ఎపి మంత్రి లోకేశ్ బనకచర్ల నిర్మించి తీరుతామని చెబుతున్నారని హరీశ్ రావు వెల్లడించారు. బనకచర్లపై చంద్రబాబు బుల్డోజ్ విధానానికి బిజెపి, కాంగ్రెస్ ల మౌనమే కారణమని తెలిపారు. కాళేశ్వరం ప్రాజెక్టును వ్యతిరేకిస్తూ ఎపి సిఎం చంద్రబాబు నాయుడు ఏడు సార్లు ఉత్తరాలు రాస్తే, లోకేశ్ ఎప్పుడూ అడ్డుకోలేదని చెబుతున్నారని తప్పుపట్టారు. తెలంగాణలో రెండు నదులను హస్తగతం చేసుకునే కుట్రలు జరుగుతున్నాయనీ, దీన్ని అడ్డుకుని తీరుతామని హెచ్చరించారు. ఉమ్మడి ఎపిలో తెలంగాణకు 968 టిఎంసిలను తెలంగాణకు వాటాగా కేటాయించారనీ, అయినప్పటికీ తెలంగాణ ప్రాజెక్టులను అడ్డుకుంటున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు. 968 టిఎంసి పరిధిలో నిర్మిస్తున్న ప్రాజెక్టులను అడ్డుకుంటూ కేంద్రానికి రాసిన లేఖలను ఉపసంహరించుకోవాలని ఎపి ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.

చంద్రబాబుది ప్రాంతీయ విద్వేషమా? లోకేశ్‌కు హరీశ్‌రావు ప్రశ్న

ఉమ్మడి ఆంధ్రప్రదేశ్‌లో బాబ్లీ, ఆల్‌మట్టిపై పోరాడిన చంద్రబాబునాయుడిది ప్రాంతీయ విద్వేషమా? అని ఏపీ మంత్రి లోకేశ్‌ను హరీశ్‌రావు ప్రశ్నించారు. గోదావరి నదిలో తెలంగాణ వాటా అడిగితే ప్రాంతీయ విద్వేషాన్ని రెచ్చగొడుతున్నామని తమను విమర్శిస్తున్న లోకేశ్ ముందు చంద్రబాబు గురించి చెప్పాలన్నారు. సుప్రీం కోర్టుకు వెళ్లి అయినా సరే కెసిఆర్, బిఆర్ఎస్ తెలంగాణ హక్కులను కాపాడుతుందని స్పష్టం చేశారు. అనుమతులు తెచ్చుకునే పద్ధతి మీకు తెలిస్తే, ఆపే పద్ధతి కూడా మాకు తెలుసని హెచ్చరించారు. రాష్ట్రానికి చెందిన ఎనిమిది మంది కాంగ్రెస్ ఎంపిలు, ఎనిమది మంది బిజెపి ఎంపిలు అడ్జర్న్ మెంట్ మోషన్ ఇచ్చి ఎందుకు బనకచర్ల మీద నిలదీయడం లేదు? అని హరీశ్ రావు ప్రశ్నించారు.

72 గంటలు నిరాహారదీక్ష చేసి తీరుతా

- కల్వకుంట్ల కవిత

ప్రజాశక్తి - హైదరాబాద్ బ్యూరో

బిసిలకు 42 శాతం రిజర్వేషన్లు సాధించే వరకు విశ్రమించేది లేదని తెలంగాణ జాగృతి అధ్యక్షురాలు, బీఆర్ఎస్ ఎమ్మెల్సీ కల్వకుంట్ల కవిత స్పష్టం చేశారు. దీక్షకు అనుమతించందుకు పోలీసులు కొర్రీలు పెడుతూ సాకులు చెబుతున్నారని ప్రభుత్వ వైఖరిపై ఆమె ఆగ్రహం వ్యక్తం చేశారు. హైకోర్టును ఆశ్రయిం చి దీక్షకు అనుమతి కోరనున్నట్టు తెలిపారు. ఇప్పటికే ఆగస్టు 4 ఉదయం 10 గంటల నుంచి 7వ తేదీ ఉదయం 10 గంటల వరకు 72 గంటల పాటు నిరాహారదీక్ష చేస్తానని కవిత ప్రకటించిన సంగతి తెలిసిందే. ఆమె ప్రకటించిన రోజే పోలీసుల అనుమతి కోరు తూ తెలంగాణ జాగృతి నాయకులు పోలీసు లకు దరఖాస్తు అందచేశా రు. అనుమతిపై నిర్ణయం ప్రకటిస్తామని శు క్రవారం సాయం త్రం వరకు సాగదీయడంతో హైకోర్టును ఆశ్రయించనున్నారు.

మద్యం మాఫియాను పెంచి పోషిస్తున్న కాంగ్రెస్

- కల్తీ పేరుతో కల్లు దుకాణాలను మూసేసేందుకు కుట్ర
- మాజీ మంత్రి శ్రీనివాస్ గౌడ్

ప్రజాశక్తి -హైదరాబాద్ బ్యూరో

ఆదాయం పెంచుకునేందుకు కాంగ్రెస్ ప్రభుత్వం రాష్ట్రంలో మద్యం మాఫియాను పెంచి పోషిస్తోందని మాజీ మంత్రి శ్రీనివాస్‌గౌడ్ ఆరోపించారు. శుక్రవారం హైదరాబాద్‌లోని తెలంగాణ భవన్‌లో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో ఆయన మాట్లాడుతూ ఎక్సయిజ్ పాలసీ గడువు నవంబర్ దాకా ఉండగా ఇపుడే కొత్త మద్యం దుకాణాలకు దరఖాస్తులు ఆహ్వానించాలని ప్రభుత్వం ఆలోచిస్తోందని విమర్శించారు. బెల్ట్ షాపులు లేకుండా చేస్తామని ప్రచారం చేస్తూ... అడుగడుగునా మద్యం షాపులు తెరవాలని ప్రణాళిక వేస్తున్నారని ఆరోపించారు. కల్తీ బూచీ చూపి హైదరాబాద్‌లో కల్లు దుకాణాలను మూసి వేసే కుట్ర చేస్తున్నారని ఆందోళన వ్యక్తం చేశారు. రెండు షాపుల్లో కల్తీ ఘటనలు జరిగాయనే సాకు చూపి మొత్తం కల్లు దుకాణాలపై దాడులు చేసి భయభ్రాంతులు చేస్తున్నారని విమర్శించారు. కల్లు దుకాణాలను మూసి వేసే కుట్రను అడ్డుకుంటామని హెచ్చరించారు. కాంగ్రెస్ మ్యానిఫెస్టోలో గౌడ సోదరులకు ఇచ్చిన ఏ ఒక్క హామీ అమలు కాలేదని గుర్తు చేశారు. ప్రమాదవశాత్తు మరణించిన గీత కార్మికుల కుటుంబాలకు ఎక్స్ గ్రేషియా కూడా చెల్లించడం లేదని ఆవేదన వ్యక్తం చేశారు. శాసన మండలి మాజీ చైర్మెన్ స్వామి గౌడ్ మాట్లాడుతూ కల్లు దుకాణాలను మూసేస్తే ప్రభుత్వం తగిన మూల్యం చెల్లించక తప్పదని హెచ్చరించారు. హైదరాబాద్‌లో కల్లు దుకాణాలపై ఆధారపడి లక్షా యాభై వేల మంది బతుకుతున్నారని గుర్తు చేశారు. వారి పొట్టగొట్టడం మానుకోవాలని హితవు పలికారు.

కృష్ణమూర్తి పోరాట స్ఫూర్తితో భూపోరాటాలు

- రైతు, వ్యవసాయ కార్మిక సంఘం

ప్రజాశక్తి - హైదరాబాద్ బ్యూరో

వీర తెలంగాణ సాయుధ రైతాంగ పోరాట యోధులు కాచం కృష్ణమూర్తి పోరాట స్ఫూర్తితో భూపోరాటాలు నిర్వహించనున్నట్టు వ్యవసాయ కార్మిక సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఆర్ వెంకట్రాములు, రైతు సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి టి సాగర్ తెలిపారు. శుక్రవారం హైదరాబాద్‌లోని వ్యవసాయ కార్మిక సంఘం రాష్ట్ర కార్యాలయంలో కృష్ణమూర్తి 19వ వర్ధంతిని నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన చిత్రపటానికి పూలమాలలేసి నివాళులర్పించారు. అనంతరం వారు మాట్లాడుతూ అనేక ఆటుపోట్లు, నిర్బంధాలను ఎదుర్కొంటూ పీడిత ప్రజలకోసం చివరి వరకు పోరాడారని గుర్తు చేశారు. బాంచెన్‌దొరా నీ కాల్మొక్తా అన్నోళ్లతోనే బందూకులు పట్టించారని తెలిపారు. భూస్వాముల భూములను పేదలకు పంచటంలో కీలక పాత్ర వహించారని పేర్కొన్నారు. ఆంధ్రప్రదేశ్ వ్యవసాయ కార్మిక సంఘానికి అధ్యక్షులుగా బాధ్యతలు నిర్వర్తిస్తూ అనేక పోరాటాలకు నాయకత్వం వహించారని తెలిపారు.

విద్యార్థుల జీవితాలతో చెలగాటమాడొద్దు

- ఫీజురీయింబర్స్‌మెంట్, స్కాలర్‌షిప్ బకాయిలు చెల్లించాలి
- ఇందిరాపార్క్ వద్ద ధర్నాలో వక్తలు

ఇందిరాపార్క్ వద్ద ధర్నాలో నారాయణ, ఎంపి కృష్ణయ్య, ఎమ్మెల్సీ శ్రావణ్ తదితరులు

ప్రజాశక్తి - హైదరాబాద్ బ్యూరో

రాష్ట్ర ప్రభుత్వం విద్యార్థుల జీవితాలతో చెలగాటమాడకుండా పెండింగ్ స్కాలర్‌షిప్, ఫీజురీయింబర్స్‌మెంట్ బకాయిలు వెంటనే చెల్లించాలని సీపీఐ జాతీయ కార్యదర్శి నారాయణ, బిసి సంక్షేమ సంఘం జాతీయ అధ్యక్షులు, ఎంపి ఆర్ కృష్ణయ్య, ఎమ్మెల్సీ దాసోజు శ్రావణ్ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. బిసి విద్యార్థి సంఘం రాష్ట్ర అధ్యక్షులు వేముల రామకృష్ణ అధ్యక్షతన శుక్రవారం హైదరాబాద్ ఇందిరాపార్క్ ధర్నా చౌక్ వద్ద ధర్నా చేశారు. ఈ సందర్భంగా నారాయణ మాట్లాడుతూ.. విద్యార్థులకు ఫీజురీయింబర్స్‌మెంట్ ఇవ్వకపోవడం బాధాకరమన్నారు. ప్రభుత్వం కాంట్రాక్టర్లకు డబ్బులు ఇవ్వకపోయినా పర్వాలేదు కానీ విద్యార్థులకు మాత్రం ఫీజురీయింబర్స్‌మెంట్ వెంటనే విడుదల చేయాలని డిమాండ్ చేశారు. అధికారంలోకి వచ్చినంక ఖజానా ఖాళీగా ఉందని సీఎం రేవంత్‌రెడ్డి చెప్పడం ఎంతవరకు సమంజసమని ప్రశ్నించారు. ఫీజురీయింబర్స్‌మెంట్‌ను సక్రమంగా అమలు చేయకపోవడం వల్ల లక్షలాది మంది విద్యార్థుల భవిష్యత్ అంధకారంలోకి వెళ్తోందన్నారు. ఒకవైపు ఫీజు బకాయిలు చెల్లించకుండా.. ఇంకో వైపు "ట్రస్ట్ బ్యాంకు" ఏర్పాటు చేసి దాని ద్వారా ఫీజులు చెల్లిస్తామని కొత్త నాటకానికి తెరలేపారన్నారు. ఈ ప్రతిపాదన ఎట్టి పరిస్థితుల్లోనూ అంగీకరించేది లేదన్నారు.

ఈ సందర్భంగా ఆర్.కృష్ణయ్య మాట్లాడుతూ.. రాష్ట్రంలో 14 లక్షల మంది కాలేజీ విద్యార్థుల ఫీజు బకాయిలు రూ.6000 కోట్లు వెంటనే చెల్లించాలని కోరారు. 100 బీసీ కాలేజీ హాస్టళ్లు మంజూరు చేయాలని, 119 బీసీ గురుకులాలు మంజూరు చేయాలని, బీసీ గురుకుల పాఠశాలల్లో 20 శాతం సీట్లు పెంచాలని డిమాండ్ చేశారు. విద్య రాజ్యాంగబద్ధమైన హక్కు అని.. ఎస్సీ, ఎస్టీ, బీసీల అభివృద్ధికి ఉపయోగపడే ఈ స్కీమ్‌ను ప్రభుత్వం ఉద్దేశపూర్వకంగా నీరుగారుస్తున్నదని విమర్శించారు. అనేక పథకాలకు లక్షల కోట్ల అప్పు తెస్తున్న ప్రభుత్వం ఫీజురీయింబర్స్‌మెంట్ కోసం రూ.6000 కోట్లు అప్పు తెస్తే ఎవరు అడ్డుకుంటారని ప్రశ్నించారు. దాసోజు శ్రవణ్ మాట్లాడుతూ.. కాంగ్రెస్ అధికారంలోకి వచ్చి 20 నెలలైనా ఫీజురీయింబర్స్‌మెంట్, స్కాలర్‌షిప్‌కు రూ.20 కూడా విడుదల చేయాలని ఆగ్రహం వ్యక్తం చేశారు. ఈ పథకం అమలుకు ఏటా నాలుగు శాఖల ద్వారా బడ్జెట్‌లో రూ.5000 కోట్ల బడ్జెట్ కేటాయించి కూడా ఒక్క రూపాయి విడుదల చేయకుండా ల్యాప్స్ చేశారన్నారు. పక్క రాష్ట్రమైన ఆంధ్రప్రదేశ్‌లో రెండు దఫాలుగా రూ.1500 కోట్లు విడుదల చేశారని, మన రాష్ట్రంలో బకాయిలు విడుదల చేయకుండా విద్యార్థులను ఇబ్బందులు పెడుతున్నారని అన్నారు. ఈ కార్యక్రమంలో వకుళాభరణం కృష్ణమోహన్, నీలా వెంకటేష్, గుజ్జ సత్యం, సుధాకర్, నందగోపాల్, రాందేవ్ మోడీ తదితర నాయకులు పాల్గొన్నారు.

ఆర్థిక సమస్యలతో యువరైతు ఆత్మహత్య

- సిద్దిపేట జిల్లా జగదేవ్‌పూర్ మండలం తీగుల్‌లో ఘటన

ప్రజాశక్తి - హైదరాబాద్ బ్యూరో

ఆర్థిక ఇబ్బందులతో బాధపడుతూ ఓ యువరైతు ఉరేసుకుని ఆత్మహత్య చేసుకున్న ఘటన సిద్దిపేట జిల్లా జగదేవ్‌పూర్ మండలం తీగుల్ గ్రామంలో శుక్రవారం జరిగింది. ఎస్ఐ కృష్ణారెడ్డి తెలిపిన వివరాల ప్రకారం.. తీగుల్ గ్రామానికి చెందిన బుధారి నరేందర్ (34) తనకున్న అరెకరా భూమితో పాటు మరికొంత భూమిని కౌలుకు తీసుకొని వ్యవసాయం చేస్తూ కుటుంబాన్ని పోషిస్తున్నాడు. ఇతనికి భార్య రేవతి, ముగ్గురు సంతానం. అయితే వ్యవసాయ ఖర్చులతో పాటు ఇంటి నిర్వహణ కోసం చేసిన రూ.8 లక్షల నుంచి రూ.10 లక్షల వరకు అప్పు చేశాడు. అవి తీరక ఆర్థిక ఇబ్బందులతో తీవ్ర మనస్తాపానికి గురయ్యారు. ఇటీవల అర ఎకరా నుంచి ఎనిమిది గుంటల భూమిని అమ్మినా.. అప్పు పూర్తిగా తీరలేదు. ఈ క్రమంలోనే శుక్రవారం పంట చిట్టి చెల్లించాల్సి ఉండగా.. డబ్బు లేకపోవడంతో తీవ్ర మనస్తాపం చెందాడు. దాంతో తన వ్యవసాయ పొలంలో వేప చెట్టుకు ఉరేసుకొని మృతి చెందారు. మృతదేహాన్ని పోస్టుమార్టం నిమిత్తం గజ్వేల్ ప్రభుత్వాస్పత్రికి తరలించారు. మృతుని భార్య ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నట్టు ఎస్ఐ తెలిపారు.

ప్రజలకు ఇచ్చిన మాట నిలబెట్టుకుంటున్నాం

- కాంగ్రెస్ ఎమ్మెల్యే యశస్వినీరెడ్డి

ప్రజాశక్తి -హైదరాబాద్ బ్యూరో

ఎన్నికల్లో కాంగ్రెస్ ఇచ్చిన హామీలను నిలబెట్టుకుంటున్నామని ఎమ్మెల్యే యశస్వినీరెడ్డి తెలిపారు. ప్రజాపాలనలో ప్రజాసమస్యలను పరిష్కరించాలనే ఉద్దేశంతో కాంగ్రెస్ ప్రభుత్వం అన్ని విధాల ముందుకు పోతున్నదని చెప్పారు. శుక్రవారం హైదరాబాద్‌లోని గాంధీభవన్‌లో 'ప్రజలతో ముఖాముఖి' కార్యక్రమంలో పాల్గొన్న అనంతరం ఆమె విలేకర్లతో మాట్లాడారు. ప్రజలతో ముఖాముఖి కార్యక్రమంలో రేషన్ కార్డులు, ఇందిరమ్మ ఇండ్లు తదితర అంశాలపై వినతులు స్వీకరించినట్టు తెలిపారు. వాటిని సంబంధిత అధికారుల దృష్టికి తీసుకెళ్లినట్టు వివరించారు. బిఆర్ఎస్ ప్రభుత్వం ఇచ్చిన హామీలను అమలు చేయకుండా ప్రజలను మోసం చేసిందని విమర్శించారు. కాంగ్రెస్ ప్రభుత్వం ప్రజలకు ఇచ్చిన వాగ్దానాలను నెరవేర్చుతున్నదని తెలిపారు. పాలకుర్తి నియోజకవర్గంలో కూడా తాను పల్లెబాట కార్యక్రమం మొదలు పెట్టినట్టు తెలిపారు. ప్రతి సమస్యను పరిష్కరించేందుకు ప్రభుత్వ యంత్రాంగం చర్యలు తీసుకోవాలని కోరారు. పల్లెబాట కార్యక్రమంలో భాగంగా ఇప్పటికే తాను 20 గ్రామాల్లో పర్యటించినట్టు తెలిపారు. రాజకీయ ఎత్తులు, జిత్తులను తాను పట్టించుకోబోనన్నారు. తన లక్ష్యం మొత్తం ప్రజలకు మేలు చేయడమేనన్నారు. విడతలవారీగా ఇందిరమ్మ ఇండ్లను మంజూరు చేస్తామని తెలిపారు.

ఢిల్లీ ధర్నాకు బిసి సంఘాలు రావాలి

- మాజీ ఎంపి వి. హనుమంతరావు

ప్రజాశక్తి -హైదరాబాద్ బ్యూరో

బిసిలకు 42 శాతం రిజర్వేషన్లను సాధించాలనే లక్ష్యంతో ఈనెల 5,6,7 తేదీల్లో ఢిల్లీలో పెద్ద ఎత్తున ధర్నా నిర్వహిస్తున్నామని మాజీ ఎంపి వి హనుమంతరావు చెప్పారు. ఆ ధర్నాకు బిసి సంఘాల నాయకులు, కార్యకర్తలు తరలి రావాలని పిలుపునిచ్చారు. శుక్రవారం హైదరాబాద్‌లోని గాంధీభవన్‌లో ఆయన విలేకర్లతో మాట్లాడారు. రాహుల్ గాంధీ కాశ్మీర్ నుంచి కన్యాకుమారి వరకు పాదయాత్ర చేసినట్టు గుర్తు చేశారు. ఆ సందర్భంగా సామాజిక న్యాయం కోసం మాట్లాడారని తెలిపారు. ఢిల్లీ ప్రభుత్వం దిగివచ్చేలా గతంలో ఎన్నడూ జరగని విధంగా జంతర్ మంతర్ వద్ద ధర్నా చేస్తామన్నారు.

మోసం, దగా, నయవంచనకు మరో పేరు కాంగ్రెస్

- బిఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కెటిఆర్

ప్రజాశక్తి - హైదరాబాద్ బ్యూరో

కాంగ్రెస్ అంటేనే మోసానికి మారుపేరని రుజువైందని బిఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కె తారక రామారావు విమర్శించారు. అధికారంలోకొస్తే ఫార్మా సిటీని రద్దుచేసి భూములను తిరిగి ఇస్తామని చెప్పిన కాంగ్రెస్ ప్రభుత్వం, ఇతర అవసరాలకు వాటిని మళ్లించడం అత్యంత నీచమైన చర్య అని మండిపడ్డారు. అధికారం ఉందన్న అహంకారంతో ప్రజల అనుమతి లేకుండా భూముల సర్వే జరపాలనుకోవడం ఫాసిస్టు చర్య కాకపోతే మరేంటని ప్రశ్నించారు. మా భూములు మాగ్గావాలె అని మర్లవడ్డ రైతులపై అక్రమ కేసులు పెడుతున్న ప్రభుత్వాన్ని అడ్డుకుంటామని హెచ్చరించారు. ఫార్మా రైతులను నిలువునా ముంచి అనుముల అన్నదమ్ముల కోసమే ఫ్యూచర్ సిటీని రేవంత్ రెడ్డి నిర్మిస్తున్నాడని విమర్శించారు. చట్టప్రకారం భూములను తిరిగి పొందే హక్కు ఉన్న రైతులతో ప్రభుత్వం ఎందుకు చర్చించడం లేదని ప్రశ్నించారు. ఓవైపు ఫార్మా సిటీ రద్దు చేస్తున్నట్టు ప్రకటించి, మరోవైపు కొనసాగిస్తామని హైకోర్టులో అఫిడవిట్ దాఖలు చేసిన రేవంత్ ప్రభుత్వం, అటు ప్రజలను, ఇటు న్యాయస్థానాలను మోసం చేసిందన్నారు. ఫార్మా సిటీ రద్దైతే తమ భూములు తిరిగి వస్తాయని ఆశపడ్డ రైతుల నోట్లో మట్టికొడుతున్న రేవంత్ రెడ్డికి కర్రుగాల్చి వాతపెట్టేందుకు అన్నదాతలు సిద్ధంగా ఉన్నారని కెటిఆర్ హెచ్చరించారు. లగచర్ల గిరిజన రైతుల భూములు, కంచె గచ్చిబౌలి అటవీ భూములు, అనుముల బ్రదర్స్ కోసం ఇప్పుడు ఫార్మాసిటీ అన్నదాతల భూములను చెరబట్టే పన్నాగాల దాకా..రేవంత్ పాపాల పుట్ట రోజురోజుకూ పెరిగిపోతూనే ఉందన్నారు. అబద్ధపు హామీలివ్వడం, యథేచ్ఛగా చట్టాలను ఉల్లంఘించడం, ప్రశ్నించిన వారిని వేధించడం, భూకబ్జాలు చేయడమే మూల స్తంభాలుగా రేవంత్ ప్రభుత్వ పాలన నడుస్తుందని విమర్శించారు.

మేధో సంపత్తి హక్కులను కాపాడుకోవాలి

- వైస్ ఛాన్సలర్ డాక్టర్ దండా రాజిరెడ్డి

ప్రజాశక్తి -హైదరాబాద్ బ్యూరో

మేధో సంపత్తి హక్కులతో రైతుల ఆవిష్కరణలను కాపాడుకోవాల్సిన అవసరముందని కొండా లక్ష్మణ్ తెలంగాణ ఉద్యాన విశ్వవిద్యాలయం వైస్ ఛాన్సలర్ డాక్టర్ దండా రాజిరెడ్డి సూచించారు. నెలకు కనీసం ఒక పేటెంటునైనా దాఖలు చేయాలని అధ్యాపకులు, విద్యార్థులను కోరారు. తెలంగాణ కౌన్సిల్ ఆఫ్ సైన్స్, టెక్నాలజీ (టిజిసిఒఎస్‌టి), తెలంగాణ ఉద్యాన విశ్వవిద్యాలయం ఐపీఆర్ విభాగం సంయుక్తంగా శుక్రవారం హైదరాబాద్‌లోని రాజేంద్రనగర్‌లోని కాలేజ్ ఆఫ్ హార్టికల్చర్ విభాగంలో 'ఉద్యాన రంగంలోఆవిష్కరణలు-మేధో సంపత్తి హక్కులపై నిర్వహించిన జాతీయ వర్క్‌షాప్‌లో ఆయన మాట్లాడారు. బాలానగర్ సీతాఫలం, ఆర్మూర్ పసుపు భౌగోళిక గుర్తింపు కోసం రిజిస్ట్రేషన్ జరుగుతుందన్నారు. ఉద్యాన పురోగతి నైతిక రక్షణలో మేధో సంపత్తి హక్కులు ప్రధాన పాత్ర పోషిస్తాయన్నారు. సైన్స్, చట్టం, సమాజ జ్ఞానాన్ని అనుసంధానించేందుకు పేటెంట్లను మరింతగా ప్రోత్సహించాలని తెలిపారు. విశ్వవిద్యాలయం పరిధిలోని పరిశోధకులు, విద్యార్థుల పేటెంట్ యోగ్యమైన ఆవిష్కరణలకు ఆర్థిక సహాయాన్ని వర్సిటీ అందిస్తుందని ప్రకటించారు. ఆవిష్కరణలను రక్షించడం, గ్రామీణ ఆర్థిక వ్యవస్థను మరింత బలోపేతం చేస్తుందన్నారు. దీనివల్ల రైతులకు సాధికారత లభిస్తుందని చెప్పారు. దేశంలో విజయవంతమైన భౌగోళికంగా గుర్తింపు పొందిన పంటల రిజిస్ట్రేషన్, ఉత్పత్తుల కేస్ స్టడీలను ఈ సందర్భంగా వివరించారు. మేధో మధన ఆధారిత రక్షణ విధానాలు, గ్రామీణ ఆర్థిక అభ్యున్నతి, జీవవైవిధ్య పరిరక్షణ, సాంప్రదాయ పంటలకు బ్రాండ్ గుర్తింపుకు ఎలా దోహదపడతాయో వివరించారు. ఉద్యాన పంటల భౌగోళిక గుర్తింపునకు ఉపయోగపడే భౌతిక, రసాయన లక్షణాలు, సాంస్కృతిక కథనాలను సంకలనం చేయడంలో వర్సిటీ పాత్రను ఆయన ప్రశంసించారు. జాతీయ సదస్సు ఆర్గనైజింగ్ సెక్రటరీ డాక్టర్ పిడిగం సైదయ్య మాట్లాడుతూ తెలంగాణ ఉద్యాన వారసత్వం, సాంప్రదాయ ఉద్యాన పద్ధతులపై చట్టబద్ధంగా మేధో సంపత్తి హక్కులను పొందేందుకు వర్సిటీ కృషి చేస్తుందని తెలిపారు. కార్యక్రమానికి ఉద్యాన కళాశాల అసోసియేట్ డీన్ డాక్టర్ పి. ప్రశాంత్, అసిస్టెంట్ ప్రొఫెసర్ అశ్విన్, డాక్టర్ శ్రీనివాస్, డాక్టర్ మమత, నిరోషా, డాక్టర్ జన్ని, డాక్టర్ లావణ్య, ప్రొఫెసర్లు, పరిశోధన విద్యార్థులు హాజరయ్యారు.

సైబర్ క్రిమినల్స్ అడ్డాలపై 'నిఘా'

- హైదరాబాద్ పోలీసుల స్పెషల్ ఆపరేషన్
- ఎనిమిది రాష్ట్రాల్లో దాడులు
- దేశవ్యాప్తంగా 179 కేసులు నమోదు, 48 మంది అరెస్ట్

ప్రజాశక్తి - హైదరాబాద్ బ్యూరో

దేశవ్యాప్తంగా ఉన్న సైబర్ క్రైమ్ అడ్డాల్లో హైదరాబాద్ పోలీసులు స్పెషల్ ఆపరేషన్ నిర్వహించారు. సాంకేతిక పరిజ్ఞానం, మొబైల్ యాప్‌లు వినియోగించి నేరాలకు పాల్పడుతున్న వారిపై పంజా విసిరారు. కస్టమర్‌కేర్, ఇన్వెస్ట్‌మెంట్ పేరుతో కొందరు అమాయకులను మోసగిస్తుంటే.. మరికొందరు క్రెడిట్ కార్డులు, ట్రేడింగ్, ఆన్‌లైన్ గేమింగ్ పేరుతో అందినకాడికి దండుకుంటున్న వారి తాటతీశారు. డిజిటల్ అరెస్టులు, లోన్స్, ఉద్యోగాలు ఇప్పిస్తామంటూ మాయమాటలతో చదువుకున్న వారిని సైతం బుట్టలో వేసి బ్యాంక్ ఖాతాలను ఖాళీ చేస్తున్న దుండగులను గుర్తించారు. ముఖ్యంగా రాజస్థాన్, బీహార్, ఢిల్లీ, గోవా, బెంగళూర్‌తోపాటు ఇతర రాష్ట్రాల్లో అడ్డావేస్తున్న సైబర్ నేరస్థులు దేశవ్యాప్తంగా మోసాలకు పాల్పడుతూ కోట్లు కొల్లగొడుతున్న విషయం తెలిసిందే.

తెలంగాణలోనూ వారి ఆగడాలు మితిమీరిపోతుండటంతో హైదరాబాద్ సైబర్‌క్రైమ్ పోలీసులు క్షేత్రస్థాయిలో విచారణ చేపట్టారు. సైబర్‌క్రైమ్ అడ్డాల్లోకే వెళ్లి నిందితుల వెంటపడి, వేటాడి పంజా విసిరారు.

8 రాష్ట్రాల్లో ప్రత్యేక తనిఖీలు.. 179 కేసుల నమోదు

వివిధ రాష్ట్రాలను అడ్డాగా మార్చుకున్న సైబర్ క్రైమ్ నిందితులు ఇంటర్నెట్ కాల్స్, కృత్రిమ మేధ సహాయంతో మార్ఫింగ్ వీడియోలు, వాయిస్ కాల్స్ లాంటి మోసాలపై తర్ఫీదు పొందుతున్నట్టు విచారణలో పోలీసులు గుర్తించారు. ఆ దిశగా ఆరా తీశారు. ఆంధ్రప్రదేశ్, అండమాన్ నికోబార్, అస్సాం, బీహార్, ఛత్తీస్‌గఢ్, ఢిల్లీ, గుజరాత్, గోవా, హర్యానా, జార్ఖండ్, కర్నాటక, కేరళ, మధ్యప్రదేశ్, మహారాష్ట్ర, ఒడిషా, పంజాబ్, రాజస్థాన్, తమిళనాడు, సిక్కిం, ఉత్తరప్రదేశ్, ఉత్తరాఖండ్, పశ్చిమ బెంగాల్, జమ్ము అండ్ కాశ్మీర్, తెలంగాణ రాష్ట్రాల్లో ప్రత్యేక తనిఖీలు నిర్వహించారు. దేశవ్యాప్తంగా 179 కేసులు నమోదు చేసిన సిసిఎస్ పోలీసులు 48 మందిని అరెస్టు చేశారు. వారి నుంచి 89 సెల్‌ఫోన్లు, చెక్‌బుక్‌లు-56, డెబిట్ కార్డ్‌లు-94, ల్యాప్‌టాప్‌లు-03, షెల్ కంపెనీ స్టాంపులు-12, సిమ్‌కార్డులు-25, బ్యాంక్ పాస్ పుస్తకాలు-39, ట్యాబ్‌లు-2, ప్యాక్ ఆఫ్ విజిటింగ్ కార్డులు, నగదు రికవరీ చేశారు. వారి చేతుల్లో మోసపోయిన బాధితులకు కోర్టు ఆదేశాలతో రూ.2,21,70,130 కోట్లు అందజేశారు.

ఒక్క నెలలోనే 301 ఫిర్యాదులు

ఈ ఏడాది ఒక్క జులైలోనే సైబర్ క్రైమ్ పోలీస్ స్టేషన్లకు 301 ఎన్‌సీఆర్‌పీ ఫిర్యాదులు అందాయి. బాధితుల ఫిర్యాదుతో హైదరాబాద్ నగర సైబర్ క్రైమ్ పోలీసులు దేశమంతటా ప్రత్యేక తనిఖీలను నిర్వహించారు. తప్పించుకునేందుకు ప్రయత్నించిన నేరస్థులను వెంటాడి 48 మందిని అరెస్టు చేశారు వారిలో ఆరుగురు డిజిటల్ అరెస్ట్ మోసాల్లో పాలుపంచుకోగా, 21 మంది పెట్టుబడి, ట్రేడింగ్ మోసాలకు పాల్పడుతున్నారు. మిగిలిన 21 మంది వివిధ రకాల మోసాలలో పాల్గొన్నారని పోలీసులు గుర్తించారు. దేశం అంతటా మొత్తం 415 కేసుల్లో నిందితులు పాల్గొన్నట్టు తేలింది. వీరిలో 78 మంది నిందితులు తెలంగాణలో వివిధ నేరాలకు పాల్పడ్డారు.

స్పందించకపోవడమే ఉత్తమ మార్గం డిసిపి డి కవిత

గుర్తుతెలియని వ్యక్తుల నుంచి వచ్చే ఫోన్ కాల్స్‌కు స్పందించకపోవడమే ఉత్తమ మార్గం. అటు నుంచి రికార్డ్ చేసిన వీడియో కాల్‌ను మార్ఫింగ్ చేసి బెదిరించి డబ్బులు గుంజుతారని గ్రహించాలి. ప్లస్(౦)తో మొదలయ్యే కాల్ వస్తే పట్టించుకోవద్దు. అనుమానాస్పదంగా అనిపించినా, మోసపోయినట్టు గ్రహించినా 1930కు ఫిర్యాదు చేయండి.